
# గొడుగు



నల్లగా నలుమూలలా విస్తరిస్తున్న మబ్బులు- అంతవరకు వేడి వెదజల్లిన ఎండనుండి భూదేవికి రక్షణగా గొడుగు పడుతున్నాయి.

చిక్కబడుతున్న చీకటిని చెండాడుతూ విర్రవీగి పోతున్నాయ్ మెరుపులు.

మెరుపుల పెదవుల నుండి దూసుకు వస్తున్న గర్జనల్లా గూబలదరగొడుతున్నాయి ఉరుములు.

చల్లగాలి వళ్లు విరుచుకుని ధూళి, ధూసరాలలో మేల మాడుతోంది.

ఆ ఇంటి కిటికీ రెక్కలమీదికి కూడ ఆ గాలిలోని ఉల్లాసం ప్రసరించింది.

ఆ చిరుసవ్వడికి కేశవరావు మాస్టారు తృళ్లిపడి కళ్ళు తెరిచారు.

అలవాటుగా ఆయన కళ్లు గోడగడియారం మీదకు మళ్లాయి. నీరసంగా కదుల్తోంది లోలకం. బలహీనుడి గుండెలా మ్రోగుతోంది! కాలం కాళ్లు నాలుగంకె మీద ముడుచుకున్నాయి.

ఆవలింత బద్ధకాన్నీ, వళ్లువిరుపు నిద్ర మత్తునీ పంచుకోగా, తేటపడిన కళ్లతో బావికేసి నడిచాడాయన.

కళ్యాణి, రామం ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

ఇద్దరి కళ్లలోనూ వానభయం ఉంది.

వాకిలి వారగా, గోడకున్న పెద్దమేకుకి వ్రేలాడుతోంది తండ్రి గొడుగు. కష్టాలలో చివికి, పెనుగాలులకు చిరిగి, అతుకులతో బీదబ్రతుకుకి ప్రతీకగా ఉంది.

"వెధవ వాన యిప్పుడే రావాలా మరేం పని లేనట్టు ... ఈ రోజు ఫుల్ డ్రెస్ రిహార్సల్ కూడాను. ఇక టౌను హాలు కెళ్లినట్లే" రామం కిటికీ లోంచి దర్శన మిస్తున్న ఆకాశాన్ని చూస్తూ గొణుక్కున్నాడు:

"ఉండరా నీ కెప్పుడూ నాటకాల పిచ్చి. నా కసలు ప్రైవేటు క్లాసుంది. పోర్షన్లు మిగిలిపోయేయి. ఓ పక్క పరీక్షలు నెత్తిమీద కొస్తున్నాయ్. అసలే ఫైనలియరు." కళ్యాణి మొహ మంతా దిగులు నింపుకుని అన్నమీద విసుక్కుంది.

"హు...పిచ్చిదానా...చదువులో ఏముందే చట్టుబండలు ? జీవితమంటే – ఏ ప్లస్ బి హోల్ స్క్వేర్ కాదు...ఏ మైనస్ బీ హోల్ స్క్వేరు ! ఏ బీలు రెండు రెట్లు మైనస యితే గానీ ఆన్సర్ రాదు ఇక్కడ మనిషి ఆశలకి రెట్టింపు నిరాశ కలిస్తేనే గానీ జీవితం గడవదు ... చూస్తూండు ... యీ నాటకాలే నన్ను ఒకరోజున తారాపథంలో కూర్చోపెడతాయి. మా నాటకం చూట్టానికి ప్రముఖ దర్శకులందరికూ ఆహ్వానాలు పంపాం. వాళ్లొస్తారు మన 'టాలెంటు' నచ్చిందా...అక్కడతో జీవితం మలుపు తిరిగి నట్టే...నీ అన్నయ్యగా నన్ను చెప్పుకోవటానికి నీ వళ్లు గర్వంతో గగుర్పొడుస్తుంది."

గొంతు సరిచేసుకుంటు దొడ్లోంచి లోపలికు వస్తున్న తండ్రి అడుగుల శబ్దం

# రూ. 600 లు బహుమతి పొందిన కథ

విన్పించగానే నిశ్శబ్దంగా ఉండిపోయేడు, రామం.

భార్య యిచ్చిన కాఫీ తాగి, కేశవరావు చొక్కా వేసుకున్నాడు.

అంతవరకు బట్టబయలుగా ఉన్న బనీను చిరుగుని చొక్కా దాచేసింది. చొక్కా కాలరు కూడ పిగిలి, పీచులా లేచి, గాట్టానికి బాగా లేదు. ఆ చొక్కాని ఉతికినప్పుడల్లా కళ్యాణి ఏదో 'రిపేరు' చేస్తూనే ఉంది. కొత్తగా ఏర్పడే చిరుగులు మామూలే!

"ఇంకో చొక్కా కుట్టించుకోకూడదా నాన్నా?" అంటే — తన మొహంకేసే చూస్తు "కుట్టించుకుంటానమ్మా...తప్పక కుట్టించుకుంటాను. మనింట్లో పెళ్లి సందడి రోజున మాత్రం యీ చొక్కా వేసుకోనులే సరేనా?" నవ్వులాడు.

కళ్యాణి స్తబ్దంగా ఊరుకుంటుంది. ఆమెకి తెలుసు.

చిరిగిపోయిన చొక్కాకంటే — తన పెళ్లి ఆయన మనసులో ఎక్కువ అలజడి కల్గిస్తోందని.

ఏం చేయగలదు తను మాత్రం?

చదువు పూర్తయి బియ్యే అన్పించుకున్న అన్నయ్య మాత్రం ఏం చెయ్యగల్గుతున్నాడు?

తనకి సంసారబాధలమీద అవగాహనఉంది.

బాధ్యతల పట్ల గౌరవం ఉంది.

అన్నయ్య కవి లేవు.

నాటకాలాడుతూ — సినిమా జీవితాల గురించి రంగుల కలలు కంటు కాలాన్ని వ్యర్థం చేస్తుంటాడు.

తండ్రి చెప్పినంత కాలం చెప్పి, చివరకు గాలికి విడిచేశారు.

గొడుగు చేతిలోకి తీసుకుని, జేబులో కళ్లజోడు వుందో లేదో తడిమి చూసుకున్నాడు కేశవరావు. కలంకోసం వేళ్లు వెతుక్కున్నాయి. సంతృప్తిగా తల పంకించి, చెప్పుల్లో కాళ్లు దూర్చాడు.

బయట వుండీ, వుండీ ఒక్కో చినుకు బరువుగా రాలుతూ, రానున్న పెద్ద వానకు సూచన యిస్తోంది.

నల్లటి శ్రావణ కన్య నింగినుండీ హేలగా విసుర్తున్న పేరంటం శనగల్లా కన్పిస్తున్నాయి వాన చినుకులు.

ఆమె నడుముకి చుట్టుకుంటున్న వంకెల వడ్డాణంలా మెరుపులు మెరిసిపోతున్నాయి.

"వస్తావా అమ్మా-అందాకా తీసుకెళ్లి దింపుతాను?" అడుగు బయటకు వెయ్యబోతూ అడిగేడు కేశవరావు.

నవ్వొచ్చింది కళ్యాణికి.

ఆ గొడుగులో ఒక్కరు వెళ్ళినా తడవక తప్పదు. ఇద్దరు వెళ్తే చెప్పనక్కర్లేదు!

"వుపయోగం లేదు నాన్నా! ఆ గొడుగు మీకే చాలదు...గట్టి వానకి ముడిచి, నడవాల్సిందే..."

కేశవరావు కూతురు కళ్లలోకి సూటిగా చూసేడు.

అంతలో, అతని పెదవులమీద నవ్వు మెరిసింది.

గొడుగుకేసి ఆప్యాయంగా చూసి, ప్రేమగా చేతో తడిమాడు.

"నిజమే నమ్మా! ఈ గొడుగు వయస్సు మీ కంటే చాలా ఎక్కువ. నాకు టీచరు పోస్టు దొరికిన రోజున కొన్నానిది. అప్పటికి నాకు పెళ్లే కాలేదు. ఇప్పుడు ఎదిగిన యిద్దరు బిడ్డల తండ్రిని. నా సర్వీసు, దీని సర్వీసు ఒక్కటే! అందుకే యిదంటే నాకు అపేక్ష ఎక్కువమ్మా...దీన్ని చూసుకుంటుంటే నన్ను నేను అద్దంలో చూసుకుంటున్నట్టే ఉంటుంది. గడచిన రోజులన్నీ కళ్లముందు కదుల్తాయి. ఇందులో ఒక్కొక్క కుట్టు కొక కథ ఉంది. దీని చిరుగులన్నీ స్వయంగా నా చేతో ఎందుకు కుట్టుకుంటానో తెలుసా? అలా కుట్టు కుంటూ అక్కడ ఒక స్మృతిని ముడివేస్తాను." కళ్లు చెమరుస్తున్న అనుభూతితో ఆవేశంగా చెబుతున్న తండ్రికేసి విభ్రమంగా చూస్తుండి పోయింది కళ్యాణి.

అంతలోనే తమాయించుకొని, నవ్వటానికి ప్రయత్నిస్తు "వెళ్దాం పదమ్మా! మళ్లా వానొస్తే యిబ్బంది..." అడుగు బయటకు వేసి గొడుగు తెరిచాడు.

కళ్యాణి చప్పున గొడుగు క్రిందకి వెళ్లి నిలబడింది.

ఓ అడుగు వెయ్యగానే ఆగి, ఏదో గుర్తు వచ్చినట్లు "నాన్నా! అన్నయ్య టౌనుహాలు కెళ్లారిట ..." అంది తండ్రి మొహంలోకి చూస్తు.

"రమ్మను..." అన్నాడు కేశవరావు.

"రారా...అన్నయ్యా!"

రామం వచ్చి చేరాడు.


ముగ్గురూ ముందుకి కదిలారు.


వాన చినుకుల సంఖ్య పెద్దదవుతోంది.

ఆకాశం ఆడపెళ్లి వారిల్లులా హడావిడిగా ఉంది.

"మొన్న వెళ్లొచ్చిన ఇంటర్వ్యూ సంగతేమైందిరా, రామం? జవాబేమన్నా వచ్చిందా?"

పేలవంగా నవ్వి "అలాంటి నాటి సమాధానాలు తొందరగానే వస్తాయి నాన్నా!" అన్నాడు.





ఓహో గంగాభవాని దీపావళి చేసుకుంటోందా ?

"ఏమన్నారు ?"

"నవ్వలేక పోతున్నందుకు విచారం వెలిబుచ్చారు !"

"నీ టోనుషాలు ప్రశంసలు యిప్పట్లో పూర్తికావను కుంటాను ..." వ్యంగ్యం మేళవించి అన్నాడు, కేశవరావు.

"ఈ రోజు చివరి రిహార్సలు ! ఎల్లుండే నాటకం...సినిమా డైరెక్టర్లని జడ్జీలుగా పిలుస్తున్నారు..." దాచుకోలేని సంబరంతో చెప్పాడు.

కేశవరావు అనాసక్తంగా విని, మౌనంగా నడవసాగేడు.

వాన మొదలైంది !

* * *

"అంతలా జల్లు పడుతుంటే, తడుస్తూ కిటికీ దగ్గర నిలబడ్డారేమిటి నాన్నా ! యీ తువాలుతో తుడుచుకోండి ..." కళ్యాణి మాటలకి ఉలిక్కిపడ్డాడు కేశవరావు.

యాంత్రికంగా తువాలు అందుకుని తడి అద్దుకున్నాడు.

"ఏమిటి అదోలా ఉన్నారు నాన్నా ?" పరధ్యానంగా ఉన్న తండ్రికేసి చూస్తూ అడిగింది కళ్యాణి.

ఉలిక్కిపడి — "ఎలా ఉన్నానమ్మా ?" అన్నాడు కలవరపాటు కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తూ.

"ఏదో పోగొట్టుకున్నట్టుగా ... అన్నట్టు మీ గొడుగేది నాన్నా ?" కళ్లతో అటు,

## గొడుగు

యిటు వెతుకుతు అడిగింది.

"గొడుగు నిక్షేపంలా వుందమ్మా ! నేను పోగొట్టుకున్నది అంతకంటే విలువైనది.."

"ఏమిటి నాన్నా అది ?"

"మాస్టరు గిరి! రేపే నేను రిటైరవుతున్నానమ్మా..." ఎంత నిగ్రహించుకుందామనుకున్నా స్వరాన్ని ఛేదిస్తూ వినిపించింది జీర.

"మీరేం దిగులుపడొద్దు నాన్నా! మీకు ప్రైవేట్లున్నాయికద? నాకూ నాలుగైదు ప్రైవేట్లు కుదర్చండి. ఇద్దరం కలిసి సమర్ధించుకొద్దాం..." కేశవరావు ఎదలో పితృప్రేమ పొంగి పొర్లింది.

కళ్లు తుడుచుకుంటు— "నువ్వు కొడుకుగా పుట్టి వుంటే నా జన్మ ధన్యమయ్యేది తల్లీ...అంత మాటన్నావు చాలు. ఆ నాలుగు ప్రైవేట్లూ నేనే చెబుతాను...నాలో యింకా జవసత్వాలుడిగి పోలేదమ్మా! బ్రహ్మదేవుడు బడిపంతుళ్లకి ముందుగానే గట్టి శరీరాలిచ్చి పంపిస్తాడు" వన్నెలని ఓడిపోయి, మొహం చాటు చేసుకున్నాడు.

"మేం పెరిగాం కద నా[illegible]! ఇప్పుడు మీరు మాకు పసిపాపలు...మేం ఎలా చెబితే అలా నడుచుకోవాలి. నా పరీక్షలు అయిపోయాయి గనుక— యికనుంచీ నేను మీకు సాయం చేస్తాను వద్దంటే ఊరుకోను.."

"సరేనమ్మా.. నీయిష్టం"— ఈమాటు కేశవరావు మనస్ఫూర్తిగా నవ్వగలిగేడు.

"ముందు భోజనానికి పదండి.. మీకోసం అంతా ఎదురు చూస్తున్నాం.."

"వెళ్దాం పద..." వంటింటికేసి నడిచారు, బరువుగా నిట్టూరుస్తూ.

* * *

"ఛీ ఛీ.. ఈ వెధవ నాటకాల జోలికి అసలు వెళ్లకూడదు..." రామం నాటకం స్క్రిప్టుని గోడకేసి కొట్టాడు; అదురుగా పలికి వేస్తునే.

"ఏమైందిరా?" అంది కళ్యాణి ఆశ్చర్యపోతు.

"ఎక్కడ చూద్దామన్నా కుట్ర, కుటిలత్వమే. లాలూచీలుపడి తమ కిష్టమైన వాళ్లకి ఉత్తమ నటుడు బహుమతి ఇప్పించుకున్నారు. అందుకే తెలుగు దేశంలో నాటకాలిలా అధోగతిలో పడ్డాయి..." కసిగా అన్నాడు.

"అలా నిరాశ చెందకూడదు నటశేఖరా ! తమరికి వుజ్వల భవిష్యత్ గేనా కబిర్ సినిమా స్కోపులో ఎదురు చూస్తోంది. ఇంకా క్లోజప్ రావడానికి టైము రాలేదంతే..." నవ్వు దాచుకుంటూ అంది.

కోపంగా చూసేడు చెల్లెలివంక.

గలగల నవ్వేసింది; కళ్యాణి.

"నేనంటే నీకంత తమాషాగా వుంది కదు?" వుడుక్కుంటు అన్నాడు.

"లేకపోతే ఏమిటూ? ఇంట గెలిచి రచ్చ గెలవమన్నారు. ఈ యింటికంతకీ ఒక్క గొడుగు ఎలాగో- సునందర్ని పోషిస్తున్నది నాన్న ఒక్కరే! నువ్వున్నావంటే బి య్యే చదివి నాటకాలరాయుడి వయ్యావ్..."

"ఇదుగో అటువంటి మాటలంటేనే నాకు వళ్లు మండుకొచ్చేది. నేను ఉద్యోగాల కోసం ఏ ప్రయత్నమూ చెయ్యకుండా కూర్చున్నానంటావా ?"

నవ్వింది కళ్యాణి.


"ప్రయత్నంతో నాస్తి దుర్భిక్షమ్ — అనలేదు గీతాచార్యుడు. కృషిచెయ్యాలిన్నాడు. కృషి అంటే అషామాషీ ప్రయత్నాలు కావు. అహర్నిశలూ అదే లక్ష్యంమీద గురి ఉంచి సర్వశక్తులతో శ్రమించడం..."

"కృషి — శ్రమ — శ్రమ— ఏమిటి నువ్వు చెప్పే శ్రమ ? మట్టి మొయ్యాలా, రాళ్ళు కొట్టాలా ?" [illegible] అరిచేడు.




"ఆ అవసరం వస్తే అదీ చెయ్యాలేమొ!"

"అలాంటి పనికి వేలుపోసి డిగ్రీలు చదవటందేనికీ – హాయిగా చిన్నప్పట్నుంచే తట్ట నెత్తికెత్తు కెళ్ళొచ్చుగా."

# మీ కుటుంబ ఆరోగ్యరక్షణి

"ఏదు వైద్యవిధానాలు" అనే తెలుగు పుస్తకంలో కంఠకాల రోగాలకు రోగలక్షణాలు, వాటినివారణకు, ఇంగ్లీషు, ఆయుర్వేద, ప్రకృతి, మూలిక, హోమియో అను 5 విధానాల మందులు, అర్హత అనుభవంగల డాక్టర్లు వివరించారు. మందులు అందుబాటులోలేనపుడు, యింట్లోవారికే అల్లం జీలకర్ర, వెల్లుల్లి, మిరియాలు, యింగువవంటి వాటితో రోగాలు నయం చేసుకొనే పద్ధతులు కూడా వివరించారు గృహస్థులకు, నిరుద్యోగులకు ఉపయోగం ఇది మీ వద్ద ఉంటే ఏరోగానికి కంగారు పడకుండా మీ ఇంట్లో 5 పెద్దడాక్టర్లు ఉన్నట్లుగా రక్షణ నిస్తుంది. దీని ఉపయోగం అందరికీ తెలియటానికిగాను, యీపుస్తకందర ప్లాస్టిక్ జిల్దుతో రూ 20 అయినా, వెంటనే వ్రాసి తెప్పించుకొనే వారికి తగ్గింపు ధరలో రూ.15 లకే పంపబడుతుంది ఈ తగ్గింపు ప్రస్తుత ప్రతులుమాత్రం ఉన్నంతవరకే మీ పుస్తకం కొరకు దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు-2, A P కి వ్రాయండి.





నిట్టూర్చింది కళ్యాణి.

"నీకు శరీరం పెరిగింది కానీ మెదడు పెరగలేదురా! మనిద్దరికున్న ఏడాదిన్నర తేడా ఒక్కటే నీకు పెద్దవాడిగా ఆధిక్యత యివ్వకపోతే, నిన్ను శాసించి మరీ పనులు చేయించేదాన్ని. నాన్న రిటైరయ్యారే కుటుంబం ఎలా గడుస్తుందన్న ఆలోచనుందా నీ కసలు ?"

"నాన్న రిటైరయ్యారా ?!" నమ్మలే నట్లు చూసేడు.

"వారం రోజులవుతున్నా యీ సంగతి తెలియని ఘనుడివి నీ ఒక్కడివే! దీన్నిబట్టే నీ పరిస్థితి నువ్వు అర్థం చేసుకోవచ్చు..."

"నాకేం తెలుసు ? అయినా, నాముందు మాటవరసకన్నా అనుకోపోతే ఎలా తెలుస్తుంది ? ఇంకా శలవులో ఉన్నారేమొ అనుకుంటున్నాను..."

"వెళ్ళరా...వెళ్ళి నీపని చూసుకో! నీతో వాదించి ప్రయోజనం లేదు. నాకు తలనొప్పి కూడ వస్తోంది. అమ్మ నీకోసం వంటింట్లో ఎదురుచూస్తోంది పో..." చేత్తో నుదురు గట్టిగా అదుముకుంది; కళ్యాణి

రామం చెల్లెలికేసి అదోలా చూసి, వంటింటికేసి వెళ్ళేడు.

* * *

"అమ్మా, ఆ గొడుగిలా అందుకో సీతా పలిగారింటికి వెళ్ళొస్తాను ..." చెప్పులు తొడుక్కుంటూ కూతుర్ని అడిగాడు కేశవరావు.

"అన్నయ్య తీసుకెళ్ళాడు నాన్నా..."

"ఏమిటీ – వాడు తీసుకెళ్ళాడా ? నా గొడుగు ముట్టుకోవద్దని చెప్పిగుండెలు వాడికి. దాన్ని ముట్టుకోవద్దని నువ్వు చెప్పలా ? ఏమిటమ్మా యిది ... నువ్వు కూడా..." బాధ, కోపంతో ఉడికిపోలాడి పోతున్న తండ్రిని చూసి అప్యాయంగా నవ్వింది కళ్యాణి.

"వాడు యీరోజునుండి నీ గొడుగుతో బాటు బాధ్యతలు కూడ తలకెత్తుకున్నాడు నాన్నా! ట్యూషన్లు అన్నీ వాడే చెబుతా నన్నాడు. ఉద్యోగం వచ్చేదాకా యింకొన్ని ట్యూషన్లు కూడ కుదుర్చుకుంటానన్నాడు."

"ఏమిటే ... యివన్నీ మన రామం గురించేనా నువ్వు అంటున్నదీ ?" ఆశ్చర్యంగా పడక్కుర్చీలో కూలబడ్డాడాయన.